## వ్యవసాయ యాంత్రికీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం




# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 10 మార్చి, 2026 | పేజీలు :08


# 'ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక'లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### హుస్నాబాద్ పట్టణంలో 5 కే రన్ ప్రారంభించిన మంత్రి పొన్నం




**ప్రజాపక్షం /హుస్నాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని తెలంగాణ బి సి రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు పిలుపు నిచ్చారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణంలో 5 కే రన్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మరవిందర్ మున్సిపల్ కౌన్సిలర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు యువకులు హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోజు రన్నింగ్ చేయడం వల్ల శారీరక రోగాలు దూరమవుతాయని అన్నా రు. పట్టణంలోని మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించటం జరగుతుందని అన్నారు. మనం అనారోగ్యంకు గురికాకుండ మన పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మన ఇంట్లో ఉన్న పాత వస్తువులను పాడయిన వాటిని వ్యర్థాలను రీసైక్లింగ్ చేసుకోవాలని కోరారు. పట్టణంలో ఖాళీ స్థలాల్లో నిల్వ నీళ్లలేకుండ అలాగే చెత్త చెదారం లేకుండ చూసుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యాక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ , మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న , మాజీ లైబ్రరీ చైర్మన్ కేడం లింగమూర్తి, బొల్లి శెట్టి శివయ్య, మార్కెట్ కమీటిచైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు . తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్, మంత్రి కార్యక్రమ నిర్వహణపై మంత్రి దిశానిర్దేశం :**తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 తేదివరకు 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేయాలని సర్పంచ్‌లకు, అధికారుల కోరారు. సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ కె హైమవతి , అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా పాల్గొని హుస్నాబాద్ మండల స్థాయి అధికారులు, గ్రామకార్యదర్శులు , సర్పంచ్‌లు ఉప సర్పంచ్‌లతోకార్యక్రమం నిర్వహణపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్, కలెక్టర్ కె హైమవతి మాట్లాడుతూ మార్చి 6 జూన్ 12 వరకు 99 రోజులు ప్రణాళికలతో గ్రామ స్థాయి నుండి మండల స్థా యి వరకు అందరి సమన్వయంతో విజయవంతం చేసి హుస్నాబాద్ మండలంను అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. పరిసరాల పరిశభ్రత, విద్య, వైద్య , వ్యవసాయ, ఆరోగ్యసమస్యలపై క్యాంపులు ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల్లో బిల్లు చెల్లింపుల లేకుండ చూడటం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. భద్రతపై పోలీసు శాఖ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పాఠశాలలను శుభ్రంగా ఉంచడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండిగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. గ్రామాల్లో నీటి సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలిపి వాటి వెంటనే తీర్చాలని కో రారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లకు సూచించారు. ఈ సం దర్భ ంగా సాహన్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రతి గ్రామానికి మైక్‌సెట్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఉన్నత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



వివరాలు మెయిన్‌లో...

**వరంగల్-కరీంనగర్ ప్రధాన జాతీయ రహదారిలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆ శాఖల అధికారులను ఆదేశించారు.**

# చెరువులు అన్యాక్రాంతం కాకుండా హద్దుల ఏర్పాటు




### వేసవిలో మంచి నీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలని భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి దత్తత తీసుకున్న వార్డులల్లో సీఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులతో విద్యుత్తు, మంచినీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి దత్తత కాలనీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని, సింగరేణి, మున్సిపాల్టీ మాది కాదంటే మాది కాదని పట్టించుకోకుండా వదిలేస్తున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్యం, మంచినీటి సరఫరా అభివృద్ధి బాధ్యత సింగరేణి తీసుకోవాలని తెలిపారు. ఫారెస్ట్, సింగరేణి, రెవెన్యూ భూ సమస్య పరిష్కారానికి సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాల్టీ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కొన్ని వార్డులలో మిషన్ భగీరథ వాటర్ పైపు లైన్ లీకేజీ, మరమ్మత్తులు చేయడం లేదని మరమ్మతులు నిర్వహించాలని తెలిపారు. చేతి పంపులు మరమ్మతులు నిర్వహించి మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్ద చెరువు బండ్ ను అభివృద్ధి చేయాలన్నారు. తుమ్మల చెరువును కోటి రూపాయలతో ఇప్పటికే అభివృద్ధి చేశామని, ఇంకా ఉన్న చెరువులను సింగరేణి అభివృద్ధి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఇచ్చిన రుణాలపై నివేదిక ఇవ్వాలని, అనర్హులకు ఇస్తే రికవరీ చేస్తామని తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని ఇందుకోసం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ముందు అజెండా సబ్యులకు ముందుగానే ఇవ్వాలని, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మెట్ పల్లి అంగన్ వాడి కేంద్రాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ వెన్నపు రెడ్డి సంజీవ రెడ్డి పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రంలో పలువురు చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కేంద్రానికి పిల్లల హాజరు తీరుపై సర్పంచ్ ఆరా తీసారు. అనంతరం ఆయన చేతుల మీదుగా బాలామృతం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య, ఎఎన్ఎం రాజమణి, అంగన్వాడి టీచర్ దీపిక, ఆశావర్కర్, చిన్నారులు, తల్లులు ,తదితరులు పాల్గొన్నారు.

## వే బ్రిడ్జీలు,పెట్రోల్ పంపుల తనిఖీ

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీలలో నిర్మించిన వే బ్రిడ్జీలు,పెట్రోల్ పంపులను తూనికలు కొలతల అధికారి శ్రీలత సోమవారం తనిఖీ చేసారు.ఈ సందర్భంగా వే బ్రిడ్జీల పనితీరు,సంబందిత అనుమతి పత్రాలను పరిశీలించారు.అనంతరం ముద్రలు వేసి దృవీకరణ పత్రాలు జారీ చేసారు.అనంతరం మండలంలోని పలు పెట్రోల్ పంపులను తనిఖీ చేసి ఇందనపంపుల కొలతలు,వివిధ విషయాలను పరిశీలించి ప్రజలకు ఇబ్బందుల లేకుండా నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు చేయాలని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలంలోనీ సర్వాయి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి ముంజా మహేష్ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముంజ మహేష్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గించి లాభాలు పొందవచ్చని, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి ముందు తరాలవారికి ఆరోగ్యవంతమైన జీవితం అందించవచ్చని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పోషక విలువలు పెరుగుతాయని అందరూ ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపాలని సూచించారు.ఏఈఓ కళ్యాణి, సర్వాయి గ్రామపంచాయతీ సర్పంచ్ నర్సయ్య, గ్రామ సిఆర్పి సౌజన్య, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సు రాక ప్రజల హర్షం

**ప్రజాపక్షం /నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు ప్రయాణం కొరకు గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ రోడ్డు పై ఉన్న గుంతలను పూడ్చివేసి చదును చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ చాలాకాలంగా గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు,మహిళలు,రైతులు ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని పరకాల ఆర్టిసి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగావెంటనే స్పందించి గ్రామాన్ని సందర్శించారు. తమ గ్రామానికి బస్సు వస్తుండటంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు అందుబాటులోకి ఆధునిక వైద్య సేవలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మారై సేవలు
### ఎమ్మారై యంత్రం కోసం గదులు ఏర్పాటు చేయాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలోని ప్రభుత్వ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో ఏర్పాటు చేయనున్న ఎమ్మారై యంత్రం కోసం అవసరమైన గదులు, మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేయనున్న గదుల విస్తీర్ణం, భద్రతా ప్రమాణాలు, విద్యుత్ సరఫరా, ప్రత్యేక రక్షణ గోడలు తదితర అంశాలపై అధికారులతో చర్చించి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మారై యంత్రం ఏర్పాటు ద్వారా రోగులకు మెరుగైన నిర్ధారణ సేవలు అందుతాయని కలెక్టర్ తెలిపారు. అలాగే పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ఎమ్మారై సేవలను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో సంబంధిత వైద్య అధికారులు,ఇంజినీరింగ్అధికారులుతదితరులుపాల్గొన్నా రు.

## 16న చలో హైదరాబాద్

### మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కు వినతి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పాధ్యక్షురాలు కొరిమి సుగుణ తెలిపారు. జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.వారి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సుగుణ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ కు పదివేల గౌరవ వేతనం వెంటనే ప్రభుత్వం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకులు కోడిగుడ్లకు ధరలు పెంచాలని అనేక సమస్యలపై 16న జరిగే సమావేశంలో చర్చించడం జరుగుతుందని కావున మధ్యాహ్న భోజన వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ, సుగుణ, లక్ష్మి, సునీత వెంకటమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూసం రాజమౌళికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రేవూరి



**ప్రజాపక్షం/గీసుకొండ :** జాతీయ ఆదర్శ గ్రామం అయిన గంగాదేవి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి గుండెపోటుతో మృతిచెందగా వారి భౌతిక కాయానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగదేవిపల్లి గ్రామం దేశంలోనే అత్యుత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందడంలో కూసం రాజమౌళి కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. గ్రామ అభివృద్ధి,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.రాజమౌళి మరణం తనకు వ్యక్తిగతంగా మంచి తోడును కోల్పోయినట్లుగా ఉందని, నియోజకవర్గానికి వారి మరణం తీరని లోటని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రాజమౌళి మరణం తనకు వ్యక్తిగతంగా మంచి తోడును కోల్పోయినట్లుగా ఉందని, నియోజకవర్గానికి వారి మరణం తీరని లోటని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## మెడికవర్ కార్డియాలజిస్ట్‌కు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గౌరవం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మెడికవర్ హాస్పిటల్ వరంగల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్‌గా సేవలందిస్తున్న డాక్టర్ సంతోష్ మోదానికి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఇటీవల నిర్వహించిన సీఏడీ ఇంటర్ వెన్షన్ 2026 అంతర్జాతీయ సదస్సులో అకాడమీ ఆఫ్ కార్డియాక్ ఇంటర్వెన్షన్స్ సంస్థ ఆయనకు సీనియర్ ఇంటర్ వెన్షనల్ ఫెలో బిరుదును ప్రదానం చేసింది.ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కార్డియాలజీ నిపుణులు ప్రొఫెసర్ ఆంటోనియో కొలోంబో, ప్రొఫెసర్ బెర్న్‌హార్డ్ మేయర్ చేతుల మీదుగా డాక్టర్ సంతోష్ మోదాని ఈ గౌరవాన్ని అందుకున్నారు.క్లిష్టమైన కార్డియాక్ ఇంటర్వెన్షన్స్‌లో ఆయన ప్రదర్శించిన నైపుణ్యం, వృత్తిపరమైన ప్రతిభ, వైద్య రంగానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గుర్తింపును అందజేశారు.సీనియర్ ఇంటర్ వెన్షనల్ ఫెలో బిరుదు అత్యున్నత నైపుణ్యం కలిగిన ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులకు మాత్రమే ప్రదానం చేయబడుతుంది. సాంకేతిక నైపుణ్యం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన వైద్య సేవలు అందించడం, హృదయ రోగులకు అత్యుత్తమ చికిత్సను అందించడంలో చూపిన నిబద్ధత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తారు.డాక్టర్ సంతోష్ మోదాని క్లిష్టమైన యాంజియోప్లాస్టీలు, హై రిస్క్ కరోనరీ ఇంటర్వెన్షన్స్, అ త్యవసర గుండె చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆధునిక వైద్య సాంకేతికతలను వినియోగిస్తూ వరంగల్‌లో అధునాతన కార్డియాక్ చి కిత్సా సేవలను బలోపేతం చేయడంలో ఆయన కీలక పా త్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మో దాని మాట్లాడుతూ ఈ గౌరవం తన సహచరులు, ఆసుపత్రి యాజమాన్యం మరియు తనపై నమ్మకం ఉంచిన రోగుల సహకార ఫలితమని తెలిపారు. ఈ గుర్తింపు తనకు మరింత ప్రేరణనిచ్చి, వరంగల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాల హృదయ వైద్య సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు కృషి కొనసాగిస్తానని చెప్పారు.డాక్టర్ సంతోష్ మోదాని ఈ విజయాన్ని వైద్య వర్గాలు, సహచర వైద్యులు, వరంగల్ ప్రజలు హర్షిస్తూ, ఈ గౌరవం నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకువచ్చిందని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి:కలెక్టర్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామ పంచాయితి పరిధిలో గల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన విధానాలను పరిశీలించారు.ఉపాధ్యాయులతో మాట్లాడి బోధనలో నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పురోగతిని తెలుసుకుని నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలనలో డీపీవో వసంత, హౌసింగ్ పీడీ మాతృనాయక్, డీఎల్పీవో వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో మమత, ఎంపీవో శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు నర్సింగరావు, సిద్దులు, పంచాయితి కార్యదర్శి అనిల్‌రాజ్, సౌజన్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 45 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు.అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు బాధ్యతాయుతంగా దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులుపాల్గొన్నారు.

## గంగగూడెంలో క్షుద్ర పూజల కలకలం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలంలోని గంగుగూడెం గ్రామంలో కావేరి రామయ్య ఇంటి ముందు క్షుద్రపూజలు కలకలం రేపుతున్నాయి, ఈ సందర్భంగా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఒక కుటుంబానికి చెందిన వ్యక్తి తమ అనుచరులను తీసుకువచ్చి కావేరి రామయ్య ఇంటిముందు ఆదివారం మధ్య రాత్రి సుమారు ఒంటిగంట గంటల సమయంలో గ్రామంలో విద్యుత్ వీధిలైట్లు ఆఫ్ చేసి క్షుద్ర పూజలు చేస్తున్నట్లు రామయ్య కుమారులు గమనించగా రామయ్య ఇంటి ఆవరణలో నగ్నంగా, కత్తులు, గొడ్డండ్లు, మారాణాయుదాలతో ఉన్న ఆరు మంది వ్యక్తులు తమ ఇంటి ఆవరణ నుండి బయటకు పరిగెత్తడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగిందని, క్షుద్ర పూజలు చేసిన వారితో మాకు ప్రాణ హాని ఉందని కావిరి రామయ్య కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కూసం రాజమౌళికి నివాళులర్పించిన కాళీ ప్రసాద్ రావు

**ప్రజాపక్షం/గీసుకొండ :** వరంగల్ జిల్లా గీసుగొండ మండల్ గంగదేవిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని రాజమౌళి భౌతిక దేహానికి పూలమాల వేసిన నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొంగర రవి జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు, అల్లం కేదారి,మర్రి కుమార్ ,మడిశెట్టి రాముడు గడ్డమీద బాలరాజు,సంతోష్, కాందరి మురళీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక నజర్

## వరంగల్ కు భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రధాని* బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**ప్రజాపక్షం/ వరంగల్ :** గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణలో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడం తో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు, అనంతరం సోమవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయం వద్ద క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద రూ. 5257.20 కోట్లతో చేపట్టే పనులకు పాలనా పరమైన అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం



భారీగా నిధులు ఇస్తున్న ఖర్చు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే ఎయిర్‌ఫోర్ట్ మంజూరు చేసిన కేంద్రం, తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని, ఇప్పటికే స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసింది ఏమిలేదని విమర్శించారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలు లేవని దుయ్యబట్టారు. కేంద్రం నిధులు ఇస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందనిఆరోపించారు. బండ్ పనులలో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటివరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. వరంగల్‌లో బిజెపి ఎమ్మెల్యే కాని, ఎంపీ అభ్యర్థి లేకపోయినా కూడా కేంద్రం నిధులు ఇస్తుందని.. అదే అధికారంలో ఉంటే ఇంకేం నిధులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, బిజెపి కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, బైరి నాగరాజు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు పంపిణీ చేసిన ఇనగాల

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలోని గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులైన గట్టు రాజ్ నారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. ఈ నేపథ్యంలో బ్యాంక్ అందించే ప్రమాద బీమా పథకం కింద మంజూరైన బీమా చెక్కును సోమవారం హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాసంలో రాజ్ నారాయణ భార్య (నామిని) గట్టు సృజనకు బీమా చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మేనేజర్ ఎం. సందీప్ కుమార్, ఆఫీసర్ ప్రశాంత్ పాల్గొన్నారు. ఆపద సమయంలో ఖాతాదారుల కుటుంబాలను ఆదుకోవడంలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన బ్యాంక్ యాజమాన్యాన్ని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అభినందించారు.

# కుసుమ్ రాజమౌళికు జిల్లా యంత్రాంగం నివాళులు

**ప్రజాపక్షం/ వరంగల్:** గ్రామ పాలనలో విశిష్ట సేవలు అందించిన గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కుసుమ్ రాజమౌళికు జిల్లా యంత్రాంగం తరఫున సోమవారం నివాళులు అర్పించారు. జిల్లా పరిపాలన తరఫున అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వైవి గణేష్, జిల్లా పరిషత్ సిఈఓ రామ్ రెడ్డిలు రాజమౌళి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. గ్రామాభివృద్ధి, సుస్థిర గ్రామ పాలనలో కుసుమ్ రాజమౌళి చేసిన కృషి ఆదర్శప్రాయమన్నారు. ఆయన నాయకత్వంలో గంగదేవిపల్లి గ్రామం పరిశుభ్రత, ప్రజా భాగస్వామ్యం, సమగ్రాభివృద్ధిలో దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందన్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా యంత్రాంగం అభిప్రాయం వ్యక్తం చేసింది.

# మామునూరు మండలాన్ని ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మామునూరు మండల ఏర్పాటుతో వందేళ్ల నిరీక్షణకు ముగింపు పలకాలని మామునూరు మండల సాధన సమితి ప్రతినిధులు హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మండల సాధన సమితి కోరింది. సోమవారం హనుమకొండలోని వారి నివాసంలో కలిసి, మామునూరును మండల కేంద్రంగా చేయాలని కోరుతూ ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా సాధన సమితి నాయకులు గ్రామం ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయాన్ని వివరించారు.1932లోనే అప్పటి ప్రభుత్వం విమానాశ్రయం, ఇతర ప్రభుత్వ సంస్థల ఏర్పాటు కోసం మామునూరు రైతులకు చెందిన సుమారు 1900 ఎకరాల భూములను స్వాధీనం చేసుకుందని, అప్పట్లో వ్యవసాయంపైనే ఆధారపడి జీవించే వందలాది కుటుంబాలు తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చి రోడ్డున పడ్డాయన్నారు. దేశాభివృద్ధి కోసం భూములిచ్చిన తమకు దశాబ్దాలుగా అన్యాయమే జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్‌లో (43వ డివిజన్) విలీనమైనప్పటికీ, స్థానిక పరిపాలన పరంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని, భౌగోళికంగా, జనాభా పరంగా, ప్రభుత్వ భూముల లభ్యత రీత్యా మమునూరుకు మండల కేంద్రంగా మారే అన్ని అర్హతలు ఉన్నాయని, విలీన గ్రామాలను కలుపుతూ మమునూరును మండల కేంద్రం చేస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వారు స్పష్టం చేశారు. కావున మానవతా దృక్పదంతో ఆలోచించి మామునూరు ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి విన్నవించడం జరిగింది.గతంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ మామూనూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మామూనూర్ మండల సాధన సమితి ఆధ్వర్యంలో భారీ అఖిలపక్ష సమావేశం నిర్వహించామని, ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, మామూనూర్ మండల ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేశామని, ఈ తీర్మాన పత్రాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులకు కలిసి అందజేస్తున్నామని తెలిపారు. వినతిపత్రం స్వీకరించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మమునూరు ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, త్యాగాలకు మారుపేరైన మమునూరు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మమునూరు మండల సాధన సమితి సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూసం రాజమౌళి మృతి పట్ల ఎంపి కడియం కావ్య సంతాపం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం తీసుకొచ్చి, గంగదేవిపల్లి గ్రామాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేయడంలో రాజమౌళి కీలక పాత్ర పోషించారని ఎంపీ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, విద్య, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు వంటి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు గంగదేవిపల్లిని సందర్శించి గ్రామాభివృద్ధి నమూనాను అధ్యయనం చేసే స్థాయికి తీసుకెళ్లిన ఘనత కూసం రాజమౌళిదేనని ఎంపీ తెలిపారు. రాజమౌళి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి మరణంతో శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సోషల్ మీడియా రాష్ట్ర ఉత్తమ హాస్యనటుడుగా పల్లె రాములు

**ప్రజాపక్షం/నర్సంపేట :** కళాసేవను నమ్ముకుని వివిధ కార్యక్రమాలు చేపట్టిన పల్లె రాములు అందుకు గుర్తింపుగా అరుదైన గౌరవం దక్కింది. కళారంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుని, తెలంగాణ యాస బాషలతో తనదైన పద్ధతిలో పల్లె బతుకులను ప్రపంచానికి చాటిచెప్పుతున్న పల్లె రాములు తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఉత్తమ హాస్యనటుడుగా ఎంపియ్యారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరిచే విషయాలను తనదైన పద్ధతిలో వ్యంగ్యంగ వివరిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకన్నారు పల్లె రాములు. పల్లె రాములు యూట్యూబ్ చానల్ పేరుతో తను తీస్తున్న షార్ట్ ఫిలిమ్స్ పల్లెల్లోని జీవన విధానాలు, పద్ధతులను కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తుంటారు. ఇది గుర్తించిన వివేకానంద సేవా సమితి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో భాగంగా పల్లె రాములుకు ఈ అవార్డును ఇస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా పల్లె రాములు మాట్లాడుతూ ఇలాంటి సత్కారాలకు, నా పేరు ప్రతిష్టలకు కారణం తనను అభిమానిస్తున్న తెలుగు ప్రజల అభిమానమే అని అన్నారు.ఇందుకోసం నా వీడియోలు చూస్తున్న ప్రతీ ఒక్కరినీ సాధ్యమైనంత వరకు నవ్విస్తూనే ఉంటానని అవార్డు గ్రహీత పల్లె రాములు పేర్కొన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇటీవల నియామకం అయిన ఎర్రబెల్లి స్వర్ణకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసం లో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రబెల్లి స్వర్ణను శాలువాతో సత్కరించారు, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయడంతో పాటు పార్టీలో మహిళల భాగస్వామ్యం పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. మహిళా సమస్యల పట్ల పోరాడాలని, పార్టీలో, సమాజంలో మహిళల్లో చైతన్యం నింపే విధంగా కార్యాచరణ ప్రణాళిక ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ ధరలు పెంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కానుక అని సిపిఎం పట్టణ కార్యదర్శి, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి08న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద కానుకే ఇచ్చిందని ఏద్దేవా చేశారు. మహిళలను గురించి గొప్పలు చెప్పే బిజెపి ప్రభుత్వం మహిళలను వంటగదికి పరిమితం చేయడంలో మనువాద బిజెపి ముందంజలో ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు నిరంతరాయంగా పెరుగుతున్నాయని విమర్శించారు. యుద్ధం నేపంతో వంట గ్యాస్ పై రూ.60లు, వాణిజ్య సిలిండర్ పై రూ.115లు పెంచారని, మరి యుద్ధాలు లేనప్పుడు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ భారత దేశంలో ధరలు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. ఒక వైపు వంట చెరుకు వాడకాన్ని తగ్గించాలని వాయు కాలుష్యాన్ని నివారించాలని నీతులు చెబుతూ, మరో వైపు ఇష్టా రీతిగా ధరలు పెంచుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఇరాన్ పై దాడులను ఆపి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో దీర్ఘకాల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండి ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, హన్మకొండ సంజీవ, లక్క రాజు, రుద్రారపు లక్ష్మి, నాయకులు గణిపాక విలియంకెరీ, లక్ష్మి, యాకలక్ష్మి, ఇటిపాముల వెంకన్న, కందికొండ సంతోష్, దాసరి నరేశ్, జార్జ్ విక్టర్ నర్సింహ రాములు, పైస గణేశ్, ప్రణయ్ పాల్గొన్నారు

# రూ.25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభం

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** మండలంలోని నారాయణగిరి గ్రామంలో అభివృద్ధి పనులను సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో జీ రామ్ జీ నుండి మంజూరైన సుమారు రూ.25 లక్షల తో గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కాగా నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నారాయణగిరి గ్రామానికి నిధులు వచ్చేల కృషి చేసిన వల్లపురెడ్డి రామ్ రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లపురెడ్డి సంధ్య రాజిమ్మరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు దుస్స రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పింగిలి బాపురెడ్డి, మడికంటి వెంకటయ్య, వక్కల వెంకట నారాయణ, వార్డు సభ్యులు పోలేపల్లి రాజ్ కుమార్, దాసరి రాజ్ కుమార్, ఈర్ల సంధ్య రాకేష్, నాయకులు బుద్దె రమేశ్,వక్కల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పటిష్టంగా అమలు కావాలి

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని పటిష్టంగా క్షేత్రస్థాయిలో అమలు కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దారులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల వివరాలను ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల్లోగా జడ్పీ సీఈఓ కు అందజేయాలని అధికారులను ఆదేశించారు.



అదేవిధంగా మరుసటి రోజు ప్రజా పాలన ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, అధికారుల వివరాలను ముందస్తుగా అందజేయాలన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధులకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు యాప్ లో అటెండెన్స్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు క్యాజువల్ లీవ్ కోసం ఆన్లైన్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని, ఆ పై అధికారుల అనుమతితో సెలవు పై వెళ్లాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 200 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందజేశారు.కొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దారులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల వివరాలను ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల్లోగా జడ్పీ సీఈఓ కు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మరుసటి రోజు ప్రజా పాలన ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, అధికారుల వివరాలను ముందస్తుగా అందజేయాలన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధులకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు యాప్ లో అటెండెన్స్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు క్యాజువల్ లీవ్ కోసం ఆన్లైన్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని, ఆ పై అధికారుల అనుమతితో సెలవు పై వెళ్లాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 200 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందజేశారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చింది గత ప్రభుత్వమే..

## కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/బెజ్జంకి :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మానకొండూర్ ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ అనుచిత వాఖ్యలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి పార్టీ నాయకుతలో కలిసి మాట్లాడారు మండలంలో ప్రజల ప్రాణాలతో చేలగాటమాడుతూ అధికార దాహంతో ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్ నాయకులపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని రెండు పర్యాయాలు అధికారంలో ఉండి అవగాహన లేకుండ మాట్లాడటం సరైంది కాదని హెచ్చరించారు.స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని అన్ని హంగులతో సుందరికరణంగా తీర్చి దిద్దుతానని ప్రగల్భాలు పలికి ఆలయ అభివృద్ధికి నోచుకోకుండా చేశాడని అన్నారు.స్వామి వారి మొక్కుబడి కోసం ఎవరైన కానుకలు అందజేస్తే తప్పకుండా ఆలయ కమిటీ సభ్యులు స్వీకరిస్తారని అన్నారు.ఆలయ అభివృద్ధిలో పనుల్లో భాగంగా ధర్మగుండం నిర్మాణానికి ఇథనాల్ కంపెనీ యాజమాన్యం దైవ భక్తిగా డబ్బులను దేవాలయ పాలకవర్గానికి అందజేస్తే దాన్ని రాజకీయం చేస్తున్నారని ఎద్దేవ చేశారు.ఇప్పటికైనా నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య,ఆలయ చైర్మెన్ జెల్ల ప్రభాకర్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి,కత్తి రమేష్,పుర్మ నారాయణ రెడ్డి,వార్డు సభ్యులు బొనగం రమేష్,ఎలిగె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు :** గ్రామాల అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బతండా పంచాయతీ పరిధిలోని భీముడు తండాలో దాత సహాయంతో రూ.20లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, అమ్మాపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన పనులు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి రావడంతో ఎంతో సంతోషకరమన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తోందన్నారు. అమ్మాపురం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మురుగు కాల్వలను ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ ముద్దం సునీతా వీరారెడ్డి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు ముద్దం సునీతా వీరారెడ్డి, ధరావత్ విజయ లింబ, సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్రావు, గంజి విజయపాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, నాయకులు విక్రమ్రెడ్డి, మహబూబ్రెడ్డి, చెవిటి సధాకర్, సురేందర్రాజు, జగన్, అరవింద్, సురేశ్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద-ప్రజలకు అందాలి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలం రాజన్నపేట గ్రామపంచాయతీ, సర్పంచ్ పోడెం నర్సింగరావు, ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజపాలన 99, రోజుల ప్రణాళిక కార్యక్రమం, పారిశుద్ధ పనులు, మిషన్ భగీరథ, మంచినీటి పైపులైన్ లికేజి, విధి దీపాలు, నూతన ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామంలో సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాల్లో నీరుపేద ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటూ గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై మాట్లాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని నిర్ణంచడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శి ,గ్రామవార్డు సభ్యులుఅంగన్వాడీటీచర్స్, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను ప్రభావంతంగా అమలు

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో క్షేత్ర స్థాయిలో ప్రభావంతంగా అమలు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు.సోమవారం ప్రజావాణీ కార్యక్రమానికి ముందు అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ శాఖల వారిగా నిర్దేశించిన కార్యక్రమాలను ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నిర్వమించిన కార్యక్రమాల వివరాలను ఫోటోలతో సహ ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు.ఈ నెల 6 నుండి 15 వరకు పరిశుభ్రత కార్యక్రమంతో పాటు పెండింగ్ ఫైళ్ళను పరిష్కరించాలని,సంక్షేమ వసతి గృహలు,పాఠశాలల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాని అన్నారు.1415 సంవత్సరాల పిల్లలకు జిల్లా వ్యాప్తంగా అని పిహెచ్సిలో వ్యాక్సినేషన్ చేయించాలని అన్నారు.12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లకు,గ్రామ సర్పంచ్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాని సూ చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లో కల్బాడీ అబ్దుల్ హమీద్,జిల్లా రెవెన్యూ ఆఫీసర్ నాగరాజమ్మ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈ-వేస్ట్ వలన పర్యావరణానికి ప్రమాదం

## తడి, పొడి చెత్తను వేరు చేయడం తప్పనిసరి

**ప్రజాపక్షం/జనగామ:**ఈవేస్ట్ వలన పర్యావరణానికి హాని కలిగే ప్రమాదం ఉందని, అందుకే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్కుమార్ ఘా అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ మండలం శామీర్పేట పరిధిలోని చంపక్హిల్స్లో గల డిఆర్సి కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రై వేస్ట్ కలెక్షన్ సెంటర్లో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి సేకరిస్తున్న పొడి చెత్త వర్గీకరణ, నిల్వ విధానం, రికార్డుల నిర్వాహణను తనిఖీ చేశారు. దానికి సంబందించిన వివరాలు అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తనే వేరు చేసి సక్రమంగా సేకరించాలని, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వర్గీకరించి పునర్వినియోగానికి పంపాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్మికులు భద్రతా పరికరాలు ఉపయోగించాలని ఆదేశించారు. స్వచ్ఛతపై ప్రజల్లో



అవగాహన పెంచి ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే కేంద్రంలో సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ గురించి తెలుసుకున్నారు. వాటిని ఎలా వర్గీకరిస్తున్నారు అనే విషయాలపై ఆరాతీశారు. ఈవేస్ట్ వలన పర్యావరణానికి ప్రమాదమని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సాదారణ చెత్తలో కలపకుండా ప్రత్యేకంగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో డిపిఓ వసంత, డిఎల్పిఓ వెంకట్రెడ్డి, ఎంపిడిఓ సంపత్తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్కుమార్ ఘా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్తో కలిసి ప్రజల నుండి కలెక్టర్ సందీప్కుమార్ ఘా విజ్ఞప్తులను స్వీకరించారు. ఎన్నడు లేనంతగా సోమవారం 157 మంది వివిధ అంశాలపై కలెక్టర్కు ఆర్జీలు పెట్టుకున్నారు. స్వీకరించిన ధరఖాస్తులను వెంటనే ఆయా శాఖల అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరించాలని, సమస్య తీవ్రంగా ఉంటే తన దృష్టికి తేవాలని, క్షుణంగా పరిశీలించి సమస్యను వెంటనే తీర్చాలని ఆదేశించారు. జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన బింగి వెంకటమ్మ తన భర్త బిక్షపతి వికలాంగుడిగా పెన్షన్ పొందుతు మరణించాడని తనకు పెన్షన్ ఇప్పించాలని కోరారు. పెంబర్తి గ్రామానికి చెందిన కంతిరి వనిత తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. జనగామ పట్టణంలోని సంజయ్నగర్ 16వ వార్డుకు చెందిన యండి నూర్జాహాన్ చాలా సంవత్సరాల నుండి కిరాయి ఇంట్లో ఉంటున్నానని నిరుపేదనైన తను ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పలు అంశాలపై 157మంది ఆర్జీలు పెట్టుకున్నారు. ప్రతి ధరఖాస్తును కలెక్టర్ క్షుణంగా పరిశీలించి సంబందిత అధికారిని పిలిచి ఆ సమస్య ఎలా పరిష్కారం అవుతుంది, ఎన్ని రోజుల్లో పరిష్కారం చేస్తారని అడిగి వారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరాం, డిఎస్ వెంకన్న, డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లికార్జున్రావుతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాకాల నీటి విడుదలకు ఎమ్మెల్యే స్పందన

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బోల్లెపల్లి నాయకపల్లి లక్ష్మీ పురం గ్రామాల్లో పంటలకు నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకలు నర్సంపేట ఎమ్మెల్యే దోంతి మాదవరెడ్డి ని కలిసి సమస్యను వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాదవ రెడ్డి వెంటనే స్పందించి పాకాల ప్రాజెక్ట్ ఎస్‌సి అధికారితో ఫోన్‌లో మాట్లాడారు గూడూరు మండలానికి పాకాల నుంచి నీటీని విడుదల చేయాలని సూచంచగా అధికారులు ఈరోజే నీటీని వదలినట్లు తెలిపారు. దీంతో రైతులకు కొంత ఉపశమనం అభించనుందిపాకాల నుంచి నీరు మరో రెండు రోజుల్లో గూడూరు మండలానికి చురుకునే అవకాశం ఉన్నట్లు నాయకలు తెలిపారు. ఈకార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న బోల్లెపల్లి సర్పంచ్ మహెష్ మండల నాయకలు వీరస్వామి కొడి రవి మాదవ్ లక్ష్మీ పురం మాజీ సర్పంచ్ లింగ నాయక్ మాజీ వార్డు సభ్యులు హరిలాల్ పవీన్ తదితరులు పాల్గోన్నారు.

# వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులు

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**రైతులు తమ వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో వినయ్‌కుమార్ అన్నారు.సోమవారం మండలంలోని జయపురం రైతువేదికలో రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై సాంకేతికత,నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పంటల నిర్వహణ విధానాలు,ఎరువుల,పురుగుల మందులు వాడకం,యూరియా యాప్,నానోయూరియా, నానో డీఏపీ గురుంచి అవగాహన కల్పించారు. అలాగే రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు .అధిక పాల ఉత్పత్తికి పశువులలో తీసుకోవాల్సిన జగ్రత్తలు,పశుగణన గురించి పశువైద్యాధికారి సట్ల సౌమ్య రైతులకు సవివరంగా వివరించారు.ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం,ఘనామృతం గురించి మరిపెడ వ్యవసాయ సాంకేతిక అధికారి శ్రీదేవి రైతులకు వివరించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశోక్ రెడ్డి,పీఏపీఎస్ సీఈవో తండ వెంకన్న,ఏఈవోలు మౌనిక,కళ్యాణి,శరత్‌చంద్ర,లింగారెడ్డి,రావుల శ్రీను పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని కలిసిన నేతలు



**ప్రజాపక్షం/తొర్రూరు :** రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వరంగల్ డీసీసీ సభ్యులు కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రామసహాయం క్రిష్ణ కిశోర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డిని పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాలతో సత్కరించారు. దేశ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి రాజ్యసభలో వేం నరేందర్‌రెడ్డి పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పిలవక పోయినా పలకరింపు...భోజనం మాత్రం ఖాయం!




**ప్రజాపక్షం/నెక్కొండ:**ఆహ్వానం లేని అతిధులకు లేదు అనే మాట పుస్తకాలలోనే మిగిలిపోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాత్రం పరిస్థితి పూర్తిగా తారుమారైయ్యింది. ఫంక్షన్‌కు పిలిచిన వాళ్ల కంటే పిలవరి వాళ్లే ఎక్కువగా భోజనం చేస్తున్నారనే వినూత్న పరిస్థితి నెలకొంది. దీనితో ఫంక్షన్ హాళ్ల యాజామాన్యలు కొత్త బోర్డు సంస్కృతిని ప్రారంభించాయి. మహబూబాబాద్, కేసముద్రం, నెక్కొండ, నర్సంపేట, పట్టణాలలోని కొన్ని ఫంక్షన్‌హాల్‌ల ముందు యాజమాన్యాలు ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసి పిలిచిన వారే లోపలికి రావాలన్నట్లుగా సూచనలు పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రతి మండలంలో కూడా దాదాపు ప్రతి ఫంక్షన్‌కు 150 నుండి 200 మంది వరకు అతిధుల జాబితాలో లేని అతిధులు హాజరవుతున్నారనే ప్రచారం ఉంది. వివాహాలు, శుభ కార్యాయాలకు వచ్చిన అసలు బంధువులు భోజనం చేయడానికి క్యూలో నిలబడితే..అప్పటికే సడెన్ ఎంట్రీ ఇచ్చిన అనేక మంది ప్లేట్లు ఖాళీ చేఉసి వెళ్ళిపోతున్నారట. కొన్నిసార్లు దొరకని పరిస్థితులు ఎదురవుతున్నాయని నిర్వాహాకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులతో విసిగిపోయిన పలువురు కుటుంబాలు ఇప్పుడు ఫంక్షన్ హాళ్లకు దూరంగా ఇంటి ముందే చిన్నగా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికే మొగ్గు చూపుతున్నాయని యాజమాన్యాలు చెబుతున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఫంక్షన్ హాల్లు ఖాళీగా మారిపోతాయేమోనన్న ఆందోళనతో యాజమాన్యాలు బోర్డుల బాట పట్టాయని తెలుస్తోంది. ఆహ్వానం కార్డు లేకపోయినా...భోజనం మాత్రం ఖాయం అన్నట్టుంది. దానికి పిలవని అతిధుల భజన యాత్రకు చెప్పేందుకు ఫంక్షన్‌హాల్ యాజమాన్యాలు పెట్టిన బోర్డులు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చలకు దారి తీస్తున్నాయి. పిలిస్తే రండి లేదంటో ఇంట్లోనే తినండి అని సందేశమే ఈ బోర్డుల బావమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# డబుల్ బెడ్రూమ్‌లపై డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయండి



**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్, మర్రిపల్లిగూడెం, గూడూరు గ్రామాలలో గత ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన 370 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాన్ని పూర్తి చేసి నిరుపేదలకు అందించాలని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కృతనిశ్చయంతో పనిచేస్తున్న క్రమంలో డబుల్ బెడ్ రూమ్ మంజూరు కోసం కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు వినబడుచున్నవి. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల పేరు చెప్పి గాని అధికారుల పేరు చెప్పి గాని ఎవరైనా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ, నిజమైన అర్హులకే డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయింపు జరుగుతుందన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే మాకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అధికారులు ఏ ఒక్క అనర్హున్ని ఎంపిక చేసిన సస్పెండ్ అయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మౌటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, బొల్లం రాజిరెడ్డి, మాట్ల రమేష్, చెరుపల్లి రామచంద్రం, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, ఉరుసు తిరుపతి, ఆకినపల్లి బిక్షపతి, వార్డు మెంబర్ జన్ను బిక్షపతి, ఆడెపు శ్రీకాంత్, మాట్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే జిఎంతో మాజీఎమ్మెల్యేల భేటీ



**ప్రజాపక్షం/కాజీపేట :** సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సహా వరంగల్ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం సికింద్రాబాద్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వినతి పత్రాన్ని జీఎం శ్రీవాస్తవకు అందజేశారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మహారాష్ట్రలోని లాతూర్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం సందర్భంగా ఇచ్చిన ఉద్యోగ ప్యాకేజిని కాజిపేట్ భూ నిర్వాసితులకు అమలు చేయాలని వినోద్ కుమార్ నాయకత్వంలోని బృందం జీఎం ను కోరారు. కాజిపేట్ లో ఏర్పాటు అయింది రైల్వే కోచ్ ఫ్యాక్టరీయేనని జీఎం స్పష్టత ఇచ్చారని వినోద్ కుమార్ తెలిపారు.కాజీపేట్ లో రైల్వే డివిజన్ ను ఏర్పాటు చేయాలని కూడా ఆ బృందం జీఎం శ్రీవాస్తవను కోరింది.జిల్లాలో పలు చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు. దీంతో పాటు మరికొన్ని అంశాలను జీఎం దృష్టికి వారు తెచ్చారు.ఈ అంశాలపై రైల్వే జీ.ఎం. శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారని బోయినపల్లి వినోద్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ బృందంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి పరామర్శ..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండలం కేంద్రంలోని పలు కుటుంబాలను మజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్ సోమవారం పరమర్శించారు.గత కొన్ని రోజులుగా హెర్నియా సమస్యతో బాధపడుతు ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న సంకపెల్లి నర్సింహరెడ్డిని,కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న ఇట్టి నరేందర్ రెడ్డిలను స్వయంగా ఇంటికి వెళ్లి పరమర్శించారు.వారి ఆరోగ్య విషయాలను అడిగితెలుసుకుని ధైర్యం చెప్పారు.ఆనంతరం మండలంలోని బొజ్జన్నపేట శివారు భీమ్లా తండాలో బానోతు హతిరం మంజుల దంపతుల కుమారుడు ప్రవీణ్,మైబుల రిసెప్షన్‌కు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్,మాజీ దేవస్థాన చైర్మన్ బొల్లం రమేష్,లీడర్లు కర్ల నాగన్న,నకిరకంటి శివప్రసాద్,ఎండి మదర్,దొనికెన రామన్న,వీరన్న,విజయపాల్గొన్నారు.

# ప్రజాపాలన...ప్రగతి పాలనా 99లో వైద్య శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ:**ప్రజాపాలన...ప్రగతి పాలనా 99 కార్యక్రమంలో భాగంగా నెక్కొండలో వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. మండలంలోని గుండ్రపల్లి రోడ్డులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ శిభిరాన్ని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకొని అందుబాటులో ఉన్న వైద్య శిభిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్‌స్పెక్టర్ మహేందర్, డాక్టర్ నుశ్రత్ తన్విర్, డ్యూటీ డాక్టర్ సుమన్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కట్ అవుట్‌లతో కట్టడి..వేగానికి బ్రేక్!

**ప్రజాపక్షం/నెక్కొండ:**ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీసులు వినూత్న చర్యలు శ్రీకారం చుట్టారు. రహదారుల మూలమలుపులు, ప్రధాన కూడళ్లు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ వాహనం, పోలీస్ కానిస్టేబుల్ ఆకారాల్లో కట్‌వుట్లను ఏర్పాటు చేస్తున్నారు. మొదటి చూపులో నిజంగా పోలీసులు నిలబడి ఉన్నట్లు కనిపించే ఈ కట్ అవుట్లు వాహనదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడిపేవారు, అతివేగంగా వెళ్లే వాహనదారులు ఈ కట్‌అవుట్లను చూసి అక్కడ పోలీసులు ఉన్నారనే భావనతో ఒక్కసారిగా జాగ్రత్త పడుతున్నారు. దీనితో వాహనాల వేగం తగ్గి ప్రమాదాలు తగ్గే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ముందుస్తు జాగ్రత్త చర్యగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, ట్రాపిక్ ఎక్కువగా ఉండే కూడళ్ళలోనూ ఈ కట్‌అవుట్లను ఏర్పాటు చేయడంలో వాహనదారుల్లో అప్రమత్తత పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా పోలీసులు తీసుకున్న ఈ వినూత్న చర్యపై ప్రజల్లో చర్చ సాగుతోంది. కట్ అవుట్లను చూసి వాహనదారులు వేగం తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించడం వలన ప్రమాదాలు కొంత వరకు నివారించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో చెరువుల్లో జెసిబి తవ్వకాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కొరుపోలు గ్రామంలో ఉన్న ఊర చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్న ఘటన స్థానికంగా ఆందోళనకు దారి తీసింది. చెరువు పరిధిలో కొందరు ఆక్రమదారులు జేసిబిలతో బావులు తవ్వడం, ఇప్పటికే ఉన్న బావుల్లోని పూడికను తొలగించడం జరుగుతుండడంతో గ్రామస్తులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. చెరువు వంటి ప్రజా సంపదలో ఇలాంటి పనులు అధికారుల అనుమతి లేకుండా జరగడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. చెరువులు గ్రామాలకు జీవనాధారం కాగా, వాటిలో అక్రమ తవ్వకాలు కొనసాగితే భవిష్యత్తులో పర్యావరణానికి, నీటి నిల్వలకు తీవ్ర నష్టం కలిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో జిల్లా జిల్లా, మండల, గ్రామ స్థాయిలో హైడ్రా తరహా కఠిన వ్యవస్థ అవసరం ఉందని ప్రజలు కోరుతున్న తరుణంలో చెరువుల వంటి ప్రభుత్వ భూముల్లో ఇలాంటి అక్రమాలు జరగడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కావున సంబంధిత రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటి పారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి చెరువులో జరుగుతున్న తవ్వకాలను నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చిన్న కొరుపోలు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వర్ణమ్మకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/నెక్కొండ:**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నెక్కొండ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగేంద్రమ్మ, బ్లాక్ అధ్యక్షురాలు రామారపు శిరీష పాల్గొన్నారు. స్వర్ణమ్మకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం ఆమె నాయకత్వంలో మహిళా కాంగ్రెస్ మరింత బలపడాలని ఆకాంక్షించారు. మహిళల హక్కుల పరిరక్షణకు, సామాజిక అభివృద్ధికి స్వర్ణమ్మ కీలకంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగుకు సరిపడా విద్యుత్ సరఫరా చేయాలి

## విద్యుత్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**ప్రజాపక్షం/గజ్వేల్ :** సాగుకు సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ, గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా 10 గంటలు కూడా విద్యుత్ సరఫరా చేయడం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితంగా ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేసి పంటలను కాపాడగా, ప్రస్తుతం అన్నదాతలను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే వరి పంట రెండు నెలలు ఆలస్యంగా సాగు చేయగా, ఇప్పుడే అస్తవ్యస్త కరెంటుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్పష్టం చేశారు. అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతులు నష్టపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాగా యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటలను కాపాడని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే స్థితికి చేరుకున్న తెలంగాణ రైతన్నను కాపాడాలని, అందుకు సిఎం రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, ఆయా మండలాల బాధ్యులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, నేతలు నర్సింగరావు, చంద్రమోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి పాల్గొన్నారు.



## రేణుకమాత దయ ఉంటే అన్నింటా మంచిజరుగుతుంది

✻ మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట రేణుకమాత దయ ఉంటే అన్నింటా మంచి జరిగినట్లేనని, తల్లి ఎంతోమహామాన్మిత అమ్మవారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం రేణుకమాత ఎల్లమ్మ 50 ఏళ్ల వార్షికోత్సవం సందర్భంగా రేణుకమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ నేతలు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వినోద్‌గౌడ్, శ్రీకాంత్, సంపత్‌రెడ్డి, మచ్చవేణుగోపాల్‌రెడ్డి. సునిల్, బాలకిషన్, కిషన్, సత్యంగౌడ్, రాజు, అనిల్,కుమార్, లాల్‌బహదూర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండల పరిధిలోని ఇటిక్యాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను గజ్వేల్ మాజీ ఎంఎల్‌ఎ తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. ఇటిక్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తాడూరి యాదగిరి, పార్టీ కార్యకర్త నర్సోళ్ల బాలవ్వ అకాల మరణం చెందిన సమాచారం మేరకు సోమవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నర్సారెడ్డి అన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటిసి సభ్యులు చేరుకు లక్ష్మారెడ్డి, పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## దుబ్బాకలో మానవహారం

**ప్రజాపక్షం/దుబ్బాక :** దుబ్బాక మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించి పట్టణ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని మున్సిపాలిటీ కమిషనర్ కే. రమేష్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం దుబ్బాకలో 5కేరన్ నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా5రన్ కే నిర్వహించి, విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్ దేవుని రాజు, చాంద్ మియా, తునికి రాజు, సాయికుమార్, కనక రాజు, రమేశ్, నాయకులు బండి రాజు, రాజేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పేటలో ఘనంగా ఇఫ్తార్ విందు




**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట పట్టణంలోని పిట్టల కేరి హుసేని మైదాన్‌లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనార్టీ సోదరులు కోసం ఇఫ్తార్ , తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ హోం మంత్రి మహ్మద్ అలీ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ సల్మాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఏర్పాటు చేసిన తమ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం ,సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటురని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లీం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'గీతం'కు వన మహోత్సవ అవార్డు

## అవార్డు అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్ డవివిఎస్ఆర్ వర్మ




**ప్రజాపక్షం/ రాంచంద్రపురం :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గతేడాది (2025) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం,హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవం అవార్డు 2025 సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ 2025–26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక ఉపాధి, శిక్షణ కర్మాగారాలు గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్ఆర్.వర్మ ఈ అవార్డులను అందుకున్నారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డిఎస్.రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు.

# ప్రేమ విఫలమై యువతి ఆత్మహత్య



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ప్రేమ విఫలమై ఓ యువతి ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలోని వట్టిపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వట్టిపల్లి గ్రామానికి చెందిన తప్పేట్ల ఝాన్సీ(26) మండల పరిధిలోని పలుగుగడ్డ ప్రాథమిక పాఠశాలలో విద్యావాలంటీరుగా పనిచేస్తుంది. ఈ క్రమంలో ఇదే మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్‌తో గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమ వ్యవహారం నడుస్తుంది. తానే వివాహం చేసుకుంటానని నమ్మబలికిన ఆ యువకుడు ఇటీవల వేరే గ్రామానికి చెందిన యువతితో నిశ్చితార్థం జరుగుతున్నట్లుగా చెప్పి ఝాన్సీతో మాట్లాడకుండా దూరంగా ఉంటున్నట్లు వారు తెలిపారు. దీంతో మానసిక వేదనకు గురైన ఆ యువతి రెండు రోజుల క్రితం తనను ప్రేమ పేరుతో మోసం చేశాడంటు పురుగుమందుతో ప్రేమికుని ఇంటిముందు నిరసనకు దిగినట్లు తెలిపారు. దీంతో ఆ యువకునితో పాటు అతని కుటుంబ సభ్యులు ఆ యువతితో అసభ్యకరంగా ప్రర్తించడంతో పాటు హేళనగా మాట్లాడటంతో మానసికంగా వేదనకు గురైన ఆమే సాయత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతిరాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిందూ ఆదర్శరెడ్డి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి సోమవారం ఎర్రవల్లి పామ్ హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సిందుఆదర్శ్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన ఆశీర్వాదాలు పొందారు. ఐదు మున్సిపాలిటీల్లో సమిష్టి కృషి విజయం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో మాజీ మంత్రి హరీష్‌రావు సూచనల మేరకు బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తల సమిష్టి కృషితో విజయం సాధించామని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఈ విజయంపై కెసిఆర్ ఆదర్శ్‌రెడ్డిని అభినందించారు.

## ప్రజావాణిలో ఒకే దరఖాస్తు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఒకే ఒక దరఖాస్తు వచ్చినట్లు తహాసిల్దార్ మల్లయ్య తెలిపారు. రాంపూర్ గ్రామానికి చెందిన కొందరు రైతులు సర్వే నెంబర్ 266 లో ఉన్న భూమి రికార్డులో లేనందున ఆ భూమిని తమ రికార్డులో పొందుపరచాలని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారన్నారు. మండలంలోని ప్రజలు రైతులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాషి భాస్కర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ నివేదిక అశాస్త్రీయమైనదని, ఆ నివేదిక లో ఉన్నటువంటి అంశాలన్నీ ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని, క్షేత్రస్థాయిలో విద్యా విధానం ఎలా ఉందో అవగాహన లేనటువంటి వ్యక్తులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం ఏమిటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో యధావిధిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్ధు, తపస్ ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాధవరెడ్డి, నవీన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మంగ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలి

కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలం అప్పాజీ పల్లిలో పంట నమోదు యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ ప్రతిమాసింగ్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల నమోదుకు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయిలో ప్రయివేట్ సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంట సర్వేకి శ్రీకారం చుట్టింది. జియోరిఫరెన్స్ చేయబడిన కాడాస్ట్రల్ మ్యాప్లు వున్న గ్రామాలలో ప్రయివేట్ సెర్వేయేర్లూ కేంద్ర ప్రభుత్వం యాప్‌లో పంట నమోదు చేస్తారు. కాడాస్ట్రల్ మ్యాప్ అందుబాటులో లేని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ యాప్ ) లో పంట నమోదు చేస్తారు అన్నారు. ప్రతి రైతు పొలం వద్దకు (వాలంటీర్) అధికారి ప్రత్యక్షంగా వెళ్లి ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు అప్లోడ్ చేసేందుకు క్రాప్ బుకింగ్ పేరుతో మొబైల్ యాప్ తీసుకువచ్చిందన్నారు. పంట నమోదు వివరాలను మొబైల్ యాప్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: కలెక్టర్ ప్రతిమా సింగ్

### ప్రజావాణిలో 80 దరఖాస్తులు స్వీకరణ

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజావాణి ఆర్జీల పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 వినతులు స్వీకరించారు. గతవారం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలపై శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరశీలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీసీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

**జిల్లా న్యాయమూర్తిని కలసిన కలెక్టర్**

**మెదక్ :** మెదక్ జిల్లా న్యాయమూర్తి నీలిమ ను సోమవారం న్యాయమూర్తి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మర్యాద పూర్వకంగా మొక్క అందించి



కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అభివృద్ధి, న్యాయ పరిపాలనకు సంబంధించిన పలు అంశాల పై స్నేహపూర్వకంగా చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యల గురించికలెక్టర్ వివరించారు.

## సంగారెడ్డిలో మార్చి 13న జాబ్ మేళా

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** తెలంగాణ రాష్ట్ర డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ (డిఇఇటి ) ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్ తయారీ యూనిట్ జహిరాబాద్ లో ఉద్యోగాల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ తుల్జా నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 13,2026 ( శుక్రవారం) ఉదయం 09.00 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హనుమాన్ నగర్ ఇస్మాయిల్ ఖాన్ పేటలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 800 కు పైగా ఖాళీలను ట్రెయినీ,అప్రెంటీస్, పోస్టుల ద్వారా భర్తీ చేయనున్నారని వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఐటిఐ, డిప్లామా అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన యువత తమ విద్యా ధ్రువ పత్రాలు ఆదార్కార్డు బయోడేటా ,ఇతర అవసరమైన ధ్రువ పత్రాలను జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పోందాలని ఆయన కోరారు.

## యస్జిపిఎటిలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** యస్జిపిఎటి హనుమకొండ కార్యాలయంలో సోమవారం మహిళా పెన్షనర్స్ ఫోరమ్ చైర్మన్ జ్యోతి రమణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతి రమణి మాట్లాడుతూ మహిళల హక్కులన్నీ మానవహక్కులని, మన ప్రభుత్వాలనిర్ణయాలు అన్నీ మహిళలపై హింసను పెంచే విధంగా ఉంటున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కో కన్వీనర్ సుమ మాట్లాడుతూ నాటి మహిళల పోరాటాల వల్లనే మనం ఈనాడు స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని, నేటికీ సమాజంలో మహిళలపై జరుగుతున్న హింస లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు మనమంతా భాగస్వాములం కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కో కన్వీనర్ లు రాజాకొమురమ్మ, విజయలక్ష్మి , సరస్వతి, తోట రమాదేవి, అనేక మంది రిటైర్డ్ మహిళా పెన్షనర్లు పాల్గొన్నారు.

## రుణాల లక్ష్య సాధనకు బ్యాంకులు కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ ఆర్డి మాధురి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి:**జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు ఋణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆర్డి మాదురి సూచించారు. డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబందించిన జిల్లా సంప్రదింపులు కమిటీ (డిసిసి) ,జిల్లా స్థాయి సమీక్ష కమిటీ ( డిఎల్ఆర్సి) సమావేశాన్ని సోమవారం కలెక్టరేట్లో నిర్వహించారు. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఆర్డి మాదురి అధ్యక్షత వహించగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్రావు సమావేశాన్ని సమన్వయం చేశారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏజిఎమ్ శ్రీనివాస్ వెన్న నాబార్డ్ ఎజిఎమ్ డిడి కృష్ణతేజ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సిద్దిపేట శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు అన్ని బ్యాంకుల కంట్రోలర్లు హాజరయ్యారు.

సమావేశంలో డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబందించిన బ్యాంకింగ్ కార్యకలాపాలపై జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వివరాలు సమర్పించారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ జానకి రెడ్డి ఎస్సీ పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఎస్టీ బిసి కార్పోరేషన్లు డిఆర్డిఏ డిఐసి తదితర విభాగాల అధికారులు బ్యాంకులు ప్రతినిదులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రజలకు సూచించారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం తూప్రాన్ డంపింగ్ యార్డును పరిశీలించి, మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డులో నిర్వహించిన పరశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, తూప్రాన్ ఆర్డీఓ జయా చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ, మున్సిపల్ కమిషనర్ గణేష్ వైస్ చైర్మన్ సమత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

### ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండలంలో నిబంధనలు పాటించకుండా భవన నిర్మాణాలను చేపడుతున్న వారిపై తక్షన చర్యలు తసుకోవాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేని మహేష్ డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ బొల్లం శ్రీధర్కు,ఉప సర్పంచ్ మహేష్కు,పంచాయితీ కార్యదర్శికి ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కూడలి నుండి గుండారం,కల్లెపల్లి,బెజ్జంకి క్రాసింగ్ వెళ్లే ప్రధాన రోడ్డు వెంట పార్కింగ్ స్థలం లేకుండా భవన నిర్మాణాలు చేపడుతున్న వారిపై తక్షనమే చర్యలు తీసుకోవాలని అన్నారు.దుకానదారులు సూచిక బోర్డులు రోడ్డుపైనే పెట్టడంతో వాహనాలకు పార్కింగ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.నిబంధనలను ఉల్లంగించి నిర్మాణాలు చేపట్టిన వారిపై తక్షనమే చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రొడ్డ చరణ్,అంతటి సురేష్,తిరుపతి,రాకేస్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమానికి 41 వినతులు

### ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాఅధికారులు తప్పని సరిగా హాజరు కావాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** నేటి ప్రజావాణికి 41 వినతులు అందాయి. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని సమయపాలన పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ( ఇన్చార్జీ) పాండు అన్నారు. జిల్లా అధికారులు హాజరు కాకుండా వారి సహాయకులు హాజరవుతున్న విషయం గమనించామని ఇకపై అలాంటి పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేసారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రివెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 పిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తారని వారి సమస్యలను



అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడమే కాకుండా తగిన పరిష్కార మార్గాలను కూడా చూపించాలని సూచించారు. ప్రజా సమస్యల పై ఆయా శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి నారాయణఖేడ్, సబ్ కలెక్టర్ ఉమాహారతి జడ్పీసీఈఓ జానకిరెడ్డి , ఆర్డిఓలు వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## మల్లన్న కళ్యాణనికి హాజరైన ఎంపిడిఒ ఎస్ఐ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం పరిధిలోని నందగోకుల్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న కళ్యాణ మహోత్సవం పండుగ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలలో ఎంపీడీవో రాజీరెడ్డి, ఎస్ఐ రాజేష్, సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్, యాదయ్య యాదవ్, రాజయ్య యాదవ్, కార్తీక్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.



## పర్యాటక ప్రాంతంగా తీగల నాగరం చెరువు

### ఒక కోటి 30 లక్షల రూపాయలతో చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/రాంచంద్రపురం :** బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగల నాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్రెడ్డి అన్నారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పెన్సింగ్ నిర్మాణ పనులకు బుదవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండి పనుల పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేదుకు పూర్తిస్థాయిలో పెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి దేవానందం ,హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్ ఏఈ గులాం శ్రీకాంత్ పాల్గొన్నారు.



## సమానత్వం పోరాటాలతో ఏర్పడింది మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం/సదాశివపేట :** మహిళల హక్కుల కోసం కార్ల జెట్కిన్ ఆలోచనకు ప్రతి పలమే నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశివపేటలోని ఏఐటియుసి కార్యాలయంలో మండల కార్యదర్శి శంకరప్ప ఆద్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల్లో కేక్ కట్ చేసి మహిళా కళాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం ఒక పండుగలా రాలేదని ,మహిళల హక్కుల కోసం పోరాటాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైందన్నారు. మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అనుసూజ ,బుజ్జమ్మ, పూలమ్మ, గంగమ్మ, లక్ష్మి , సాదిక్ అలీ, ముస్తాఫా, బిపాషా, జ్యోతి ,వెంకగౌడ్ , శ్రీదేవి తదితరులున్నారు.

## నూతన వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్ర బోయిన అఖిల్ శ్రీ పూజిత, సోడెపు అర వింద్ అనూషల వివాహ వేడుకలలో సోమ వారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీని వాస్ రెడ్డితో కలిసి పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, లేతాకుల రంగారెడ్డి, గారే నర్సయ్య, ఐత రాంచం దర్, ముద్రబోయిన సుధాకర్, చందు రాము, చందు మల్లయ్య, గారే విష్ణు, ఉప్ప లయ్య, సింహాద్రి, యాకూబ్, పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రం లోని గ్రామ పంచాయితి సమీపంలో ఎర్ర బెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం రక్షిత తాగునీటికై మిన రల్ వాటర్ ప్లాంట్‌ను గతంలో ఏర్పాటుచే యగా ఆ మినరల్ వాటర్ ప్లాంట్ బాధ్యత నిర్వహణను సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చేపట్టి సోమవారం ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ పునఃప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోమ లత సోమశేఖర్, వార్డు సభ్యులు సందీప్, బలరామ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు, యువజన నాయకులు సోమయ్య, వేణు, కిష్టయ్య, మధు, రమేష్, కిరణ్, శ్రీను,పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**నగరంలోని ఆర్య బాలుర ఉన్నత పాఠశాల వరంగల్( రామన్న బడి) 1995...96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళన కార్యక్రమం ఘనంగా జరిగింది. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానం చేసుకొని దీవెనలు అందుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుజ్జారీ రమేష్, శ్రీధర్, రాజగోపాల్, రాజమణి, రవి, పూర్ణచందర్, స్వరాజ్ బాబు, పూర్ణచందర్, విద్యార్థులు గట్టు చందు, అనిల్, రాజు, నవీన్, రమేష్, మధు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాలను వినియోగంలోకి తీసుకురావాలి

ఎంపిడిఓ జి కిషన్




**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనా లను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వనాలను ఏర్పాటు చేసిందని, ప్రతి గ్రామంలోనూ వీటిని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశిం చారు.పచ్చదనం..పరిశుభ్రత మొక్కల పెంపకం, సంరక్ష ణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. పల్లె ప్ర కృతి వనాలను గ్రామస్థులు ఆహ్లాదకరంగా మార్చుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచా యతీ అధికారి కూచన ప్రకాష్, సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, వార్డు మెంబర్ రాజబాబు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ అవసరం

**ప్రజాపక్షం/రాయపర్తి:**కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ అవసరమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల పండిట్ దీన్‌దయాల్ బిజెపి మండల అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బిజెపి, నీతి నిజాయితీ, నిబద్ధత కలిగి, అనేక మంది కార్యకర్తలు త్యాగం చేసిన ఫలితంగా నేడు బిజెపి అత్యంత పటిష్టమైన పార్టీగా అవత రించి దేశంలో అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారంలో ఉందని తెలిపారు. కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ ఇచ్చి ప్రతి ఒక్కరికి బిజెపి ఆశయాలు, క్రమశిక్షణ గురించి అవ గాహన కల్పించి, ప్రజాక్షేత్రంలో బిజెపి శ్రేణులు అనుసరిం చాల్సిన విధానంపై, రాబోయే ఎన్నికలలో బిజెపి విజయం కోసం వ్యూహరచన ఈ శిక్షణ తరగతుల ద్వారా బోధిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా శిభిరంలో



ఆరు సెషన్స్‌లలో శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరి గింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా ప్రశిక్షణా కమిటీ కకన్వీనర్ వడ్లకొండ రవి, మండల ప్రధాన కార్యదర్శులు మందపురి రాజు, నిమ్మల అనిల్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు, మునావత్ భద్ర, మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్, మండల బిజెపి నాయకులు కూన యాదగిరి, యాదయ్య, సోడియ సురేష్, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు మంచాల సుమన్, ఎస్‌సి మోర్చా మండలాధ్యక్షుడు గారే అశోక్, మండల నాయకులు జక్కుల సందీప్, పండు రాకేస్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే కుటుంబం...సమాజానికి బలమైన ఆధారం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వ హించి ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. వరంగల్‌లో ని సుశీల్ ఫంక్షన్‌హా ల్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షు రాలు సొల్లేటి కళావతి ఆధ్వర్యంలో గార్లపాటి శ్రీలత, తాటిపల్లి రాజమణి, తాటిపల్లి సుప్రియ, గోరంట్ల సంపూర్ణ, గంధం మంజుల, తదితరులు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైస్ చైర్మన్‌లుగా ఎన్నికైన జిల్లా వ్యాప్తంగా



ఉన్న ప్రజా ప్రతినిధులను సన్మానిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు వంగేటి అశోక్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గంధం శ్రీనివాస్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహి ళలు లేనిదే కుటుంబం, సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీల్లో విజేతలకు వరంగల్ నగరానికి చెందిన వ్యాపార సంస్థలు అందించిన బహుమతులు ప్రధానం చేశాయి. జిల్లా కార్యదర్శి దేసూ లక్ష్మ ణ్, జిల్లా ఆర్యవైశ్య నాయకులు దివ్వెల పూర్ణచందర్, గార్లపాటి నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణ కోసం 5 కే రన్ కార్యక్రమం

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా 5కె రన్ ఏర్పాటు* వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 5కే రన్ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు నగర మేయర్ గుండు సుధా రాణి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమం అమలులో భాగంగా సోమవారం జిడబ్ల్యూ ఎంసి ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుంచి హనుమ కొండ వెయ్యిస్థంభాల ఆలయం వరకు నిర్వహించిన 5కే రన్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌లతో కలిసి మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ప్రజల భాగ స్వామ్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సహ కారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ అభివృద్ధి కార్య క్రమం అయినా విజయవంతం అవుతుందన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు ప్రజల్లో అవగాహన కల్పిం చేందుకు ఈ హెల్త్ రన్ నిర్వహించామని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రజలకు తాగునీటి సరఫరా, పారి శుధ్యం వంటి సేవలను జిడబ్ల్యూఎంసి ద్వారా అంది స్తున్నామన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 5కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఇవి దోహ దపడతాయని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలె క్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదే శాల మేరకు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పిం చడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏదీ లేదని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో విజయాలు సాధించగలమన్నారు. ఈ రన్ పోచమ్మ మైదాన్ వద్ద ప్రారంభమై ఎంజిఎం కూడలి, ములుగు రోడ్ మీదుగా వెయ్యిస్థంభాల ఆలయం వద్ద ముగిసింది.ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు అనంతరం అధికారులు, యువత, ప్రజలు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, జన్ను శిభారాణి, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిహెచ్ఎంఓ డాక్టర్ రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, హనుమకొండ డివైఎస్ఓ అశోక్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెంపు పేద, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం మోపుతుందని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని గ్యాస్ సిలిండర్ కట్టెల పొయ్యితో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటి సభ్యురాలు ఎండీ షబానా హాజరై మాట్లాడుతూ గృహ విని యోగ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై 115 పెంచారని ఇది పేదల కష్టార్జితాన్ని దోచుకోవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాట సుధాకర్, రాజు, రజిత, బిక్షపతి, నాయ కులు రవి, యాదగిరి, నర్సింగ్, నాగరాజు, రాజు, భాగ్య, లక్ష్మి కు ఆర్, కనకయ్య, కొమురయ్య, సోమ్య, ఖాదర్, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర స్కరించుకుని మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయితి సిబ్బందికి చీర లతో సన్మానించడం జరిగింది. హోళి, ముందస్తు ఉగాది సంబరా లను కూడా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది. వాసవి వనిత గ్రేటర్ జఫర్‌గడ్ పీఎస్‌టీలను వాసవి క్లబ్ గ్రేట ర్‌వారి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం, ఆర్యవైశ్య సంఘం, వాసవి మండల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సినేషన్‌ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రతి బాలికలు సద్వి నియోగం చేసుకోవాలని సర్పంచ్ కుల్ల మోహన్‌రావు, ఉప సర్పంచ్ కొత్వాల కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సామా జిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను సర్పంచ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్ల వల్ల అనేక కారణాల వల్ల క్యాన్సర్ మహ మ్మారి విస్తరిస్తుందని కావున 14 ఏళ్లలోపు బాలికలు హెచ్‌పివి వ్యాక్సినేషన్ తప్పకుండా వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గైన కాలజిస్ట్ సునీత, పీహెచ్‌సీ డాక్టర్ రాజమల్లు, డా. శ్రావ్య, సూపరిం డెంట్ రౌఫ్, వార్డ్ మెంబర్ మమత, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల చైతన్య ‘మాస్’ లక్ష్యం

**ప్రజాపక్షం/జనగామ :**బిసిలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాదన సమితి లక్ష్యమని మన ఆలోచన సాదన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు అన్నారు. సోమవారం జనగామ లోని పద్మశాలి కళ్యాణ మంటపంలో జరిగిన మన ఆలోచరన సాధన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం గునిగంటి చంద్రశేఖర్ అధ్యక్షత జరగగా కటకం నర్సింగరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. అట్టడుగు స్థాయి నుండి బిసి ఉద్యమం బలంగా నిర్మించాలనే లక్ష్యంతో స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో రాజకీయాలకు అతీతంగా క్రియాశీలకంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ ఉద్యమమంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని, చైతన్యానికి ప్రతీకగా చరిత్ర ప్రసిద్ధి చెందిన జనగామ జిల్లాలో మన ఆలోచన సాధన సమితి విస్తరణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. మున్సి పల్, మండల కన్వీనర్లను నియమించాలన్నారు. మాస్ విస్తరణ విభాగం బాధ్యులు నారాయణ, కన్న పరశురాములు, శ్రీనివాస్ మాట్లాడారు. మున్సిపల్ కన్వీనర్‌గా కుర్రెముల యాదగిరి, కోకన్వీ నర్‌గా దోర్నాల వెంకటేశ్వర్లు, చంద్రయ్య యాదవ్, మచ్చ బాలన ర్సయ్య, అందే సంతోస్, వగలబోయిన విజయ్‌కుమార్, జోగు సత్య నారాయణ, జనగామ మండల కన్వీనర్‌గా మూల రవి, కో కన్వీన ర్‌లుగా అంబాల అంజనేయులు, ప్రశాంత్ యాదవ్, నర్మెట మండల కన్వీనర్‌గా వంగ రవి, కో కన్వీనర్లుగా కృష్ణమూర్తి, మద్దూర్ మండల కన్వీనర్‌గా కర్ర శ్రీనివాస్, స్టేషన్‌ఘనపూర్ నియో జకవర్గ కన్వీనర్‌గా ఆమంచ మధుసూధన్, కోకన్వీనర్‌గాలుగా జక్కుల లింగయ్య, కుర్రెముల రమేష్ నియమితులన్నారు.